క్లుప్తంగా

సీసీరోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నుచ్చుగుట్టతండాలో నిర్మిస్తున్న రూ.50లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. తండావాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కు అందజేస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: బీఆర్‌ఎస్ సర్కార్ పేదలకు అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితులకు రూ.1.56లక్షల ఆర్థికసహాయాన్ని సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మంజూరు చేయించారు. బుధవారం ఈ చెక్కులను ప్రశాంత్‌కుమార్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. దండుమైలారం గ్రామానికి చెందిన అడవమ్మకు రూ.60 వేలు, నరసమ్మకు రూ.38 వేలు, మంగల్‌పల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణకు రూ.33వేలు, ఖానాపూర్ గ్రామానికి చెందిన బుగ్గరాములకు రూ.25వేల చెక్కులను బాధితులకు ప్రశాంత్ కుమార్‌రెడ్డి అందజేశారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు



ఉత్సవాల్లో నిరంజన్‌రెడ్డి తదితరులు

మంచాల: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పీసీసీ సభ్యుడు, మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆంబోత్ తండాలో బొడ్రాయి ప్రతిష్ఠాపన, బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణకు నిరంజన్‌రెడ్డి తనవంతుగా రూ.51వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాందాస్, ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హరినాయక్, కుమార్, ధన్‌రాజ్, శ్రీధర్‌రెడ్డి, వంశీ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రేపు పట్టణ ప్రగతి ఉత్సవాలు


ఇబ్రహీంపట్నం: తెలంగాణ అవతరణ, దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక బాలాజీ గార్డెన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరౌతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

పంచాయతీ సిబ్బందికి ఒకే డ్రెస్ కోడ్

ఎంపీడీఓ విజయలక్ష్మి

యాచారం: గ్రామ పంచాయతీ సిబ్బంది ఆరోగ్య భద్రతకు సర్కార్ కట్టుబడి ఉందని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 235 మంది సిబ్బందికి నూతన దుస్తులు, సబ్బులు, నూనెలు, ఇతర సామగ్రి అందజేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఆమె గునుగల్, గడ్డమల్లయ్యగూడ తదితర గ్రామాల్లో పర్యటించి సామగ్రిని పరిశీలించారు. పంచాయతీ సిబ్బందికి మొత్తం ఒకే డ్రెస్ కోడ్ ఉండాలని, ప్రతి సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉంటాయని ఆమె అన్నారు.

గునుగల్ రేషన్ డీలర్ మృతి



మచ్చ భూపాల్ (ఫైల్)

యాచారం: మండల పరిధిలోని గునుగల్ గ్రామ రేషన్ డీలర్ మచ్చ భూపాల్ బుధవారం మృతి చెందాడు. నాలుగు రోజుల కింద భూపాల్ మాల్ మార్కెట్‌కు బైక్‌పై వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా యాచారం పోలీస్ స్టేషన్ సమీపంలో అదుపుతప్పి పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో అప్పటినుంచి నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అయితే బుధవారం మధ్యాహ్నం భూపాల్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నాడు.

రోడ్డు మరమ్మతులు చేపట్టరూ..

- కంకరతేలిన చాంద్‌ఖాన్‌గూడ–బుగ్గతండా రోడ్డు
- ప్రమాదాలబారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



చాంద్‌ఖాన్ గూడ–బుగ్గ తండా రోడ్డు దుస్థితి

మంచాల: చాంద్‌ఖాన్ గూడ – బుగ్గతండా రోడ్డుపై ఏర్పడ్డ గోతులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ రోడ్డు మీద ప్రయాణం నరకప్రాయంగా మారింది. వివరాలు.. మంచాల మండలంలో చాంద్‌ఖాన్‌గూడ గేట్ నుంచి బుగ్గతండా గేట్ వరకు మూడున్నర కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్డు పూర్తిగా గోతులు ఏర్పడి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఏమాత్రం నిర్లక్ష్యంగా ప్రయాణం చేసిన వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. మూడున్నర కిలోమీటర్ల దూరంలో నాలుగు చోట్ల గోతులు ఏర్పడి రాకపోకలకు చాలాఇబ్బందిగా మారింది. ఈ రోడ్డు మీదుగానే జాపాల, అస్మత్‌పూర్, చాంద్‌ఖాన్‌గూడ, రంగాపూర్ గ్రామాల నుంచి నిత్యం ప్రజలు ఎస్‌బీఐ బ్యాంకుకు రావడం జరుగుతుంది.

రూ.31లక్షలు మంజూరు...

ఈ రోడ్డు మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.31లక్షలు మంజూరు చేసింది. నెల రోజుల క్రితం పనులు చేస్తామని ఉన్న రోడ్డు మీద కంకర తవ్వి వదిలేశారు. దీంతో బైక్‌ల రాకపోకలకు కూడా చాల ఇబ్బందిగా మారింది. తక్షణమే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించి ఇబ్బందులు లేకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి



చాంద్‌ఖాన్‌గూడ గేట్–బుగ్గతండా గేట్ రోడ్డుపై కంకర తేలి చాలా ఇబ్బందిగా మారింది. రాకపోకలకు కష్టంగా ఉంది. రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలి.

– నూకం రాజు, ఆరుట్ల

పనులు ప్రారంభిస్తాం

చాంద్‌ఖాన్ గూడ–ఆరుట్ల రోడ్డుపై గుంతలు పడిన మాట వాస్తవమే. ఈ రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసింది. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. రోడ్డు ప్రమాదాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటాం.

– సాయినాథ్‌గౌడ్, ఏఈ, పంచాయతీ రాజ్, మంచాల

ఆలయాలకు విరాళం అందజేత



రసీదు అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి తొర్రూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప మహంకాళీ అమ్మవారి ఆలయ నిర్మాణానికి డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య భారీ విరాళాన్ని అందజేశారు. రూ.2,11,116ను బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ మేకం అంజయ్య ఇతర సభ్యులకు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు.

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి..

కడ్తాల్: ఆలయ నిర్మాణానికి తోడ్పాటునందిస్తానని స్థానిక నాయకులు బోదాస్ మహేశ్ అన్నారు. మండల పరిధిలోని న్యామతాపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తులు నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి బుధవారం మహేశ్ రూ.9 లక్షలు విరాళం ప్రకటించారు.ఈ సందర్భంగా స్థానికులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, పద్మరాములు, శివయ్య, లింగం, కృష్ణయ్య, యాదయ్య, మల్లేశ్, నరేశ్, నవీన్, రాజేశ్, శ్రీను, శివ ఉన్నారు.

‘నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం’



ఆమనగల్లు: విత్తనాలను పరిశీలిస్తున్న అధికారులు

తలకొండపల్లి: ప్రభుత్వం సూచించిన ధరలకే ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి రాజు ఆదేశించారు. తలకొండపల్లి, అంతారం, వెల్జాల్ గ్రామాల్లో క్రిమి సంహారక మందుల దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, నిల్వలను పరిశీలించారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఖచ్చితంగా రసీదు ఇవ్వాలని ఆదేశించారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆమనగల్లు పట్టణంలో..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని వివిధ ఫర్టిలైజర్ దుకాణాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి అరుణకుమారి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. స్థానిక పట్టణంలోని వాసుదేవ ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవాకేంద్రం, వర్మ ఫర్టిలైజర్స్, ఆంజనేయ ఫర్టిలైజర్స్, లక్ష్మీ వేంకటేశ్వర ఆగ్రిషాపులో తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లో ఉన్న పత్తి విత్తనాలను పరిశీలించారు. విత్తనాలకు హెచ్‌టీ జన్యుపరీక్ష నిర్వహించారు. మరికొన్ని పత్తి విత్తనాల నమూనాలను సేకరించి పరీక్షా కేంద్రాలకు పంపించారు. ఏఈఓలు సాయిరాం, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికి ఆర్థికసాయం అందజేత



పెళ్లికానుక అందజేస్తున్న శ్రీనివాస్

మంచాల: గ్రామంలోని ఆడబిడ్డ పెళ్లిళ్లకు అండగా ఉంటామని బండలేమూర్ సర్పంచ్ మంగ శ్రీనివాస్ అన్నారు. బండలేమూర్ గ్రామంలో పాతులోత్ నాను–మంగమ్మ దంపతుల కూతురు పాతులోత్ రాణి పెళ్లికి బుధవారం రూ.10వేలు ఆర్థికసహాయం అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ పెళ్లికి పదివేలు, గ్రామంలో ఏవరైనా చనిపోతే రూ.5వేలు అందించడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. మాజీ సర్పంచ్ డాక్టర్ ఈశ్వర్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ నాతి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు లక్ష్మణ్, శంకర్, హన్మంత్, దేవీలాల్, వార్డుసభ్యుడు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగికి ఆర్థికసాయం..

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన గుంత శ్రీనివాసులు గత కొన్ని నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాసులు వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఫౌండేషన్ నిధులచే వ్యాధి చికిత్స నిమిత్తం ఆర్థికసహాయం అందజేస్తానని భరోసా పలికారు. ఫౌండేషన్ సభ్యులచే బుధవారం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ యాదవ్, శ్రీను, రాఘవేందర్‌గౌడ్, రవి, జగన్, శివ, రాము పాల్గొన్నారు.

19న సర్వసభ్య సమావేశం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల సర్వసభ్య సమావేశం 19వ తేదీ ఉదయం పదిన్నర గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ క్రాంతికిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ కృపేశ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

ఇద్దరు పిల్లలతో సహా మహిళ అదృశ్యం

ఇబ్రహీంపట్నం: భర్త గొడవ పడటంతో మనస్తాపానికి గురైన భార్య తన ఇద్దరు పిల్లలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఈ సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ శేఖర్ కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నంకు చెందిన లక్ష్మమ్మ, వెంకటేశ్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్యాభర్తలు గొడవ పడటంతో ఈనెల 5న ఇద్దరు పిల్లలను వెంట బెట్టుకొని ఇంట్లో నుంచి లక్ష్మమ్మ వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం వెతికినా ఫలితం దక్కలేదు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె కోసం గాలిస్తున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

యాచారం: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గురువారం యాచారం మండలంలో పర్యటిస్తారని ఎంపీడీఓ విజయలక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కళ్లపల్లితండా, నందివనపర్తి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. ఎంపీపీ కొప్పు సుకన్య, జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నోళ్ల జంగమ్మ పాల్గొంటారని ఆమె తెలిపారు. అధికారులు సకాలంలో హాజరుకాగలరని కోరారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన

తుర్కయంజాల్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం పురపాలక సంఘం పరిధిలోని తుర్కయంజాల్ వైఎస్ఆర్ నగర్ కాలనీలో రంగోళి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న మహిళలు తెలంగాణ సంస్కృతి, పండుగలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలతో కూడిన ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ, పుల్లగుర్రం కీర్తనతో పాటు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించండి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి: వెంకటాపూర్ క్రాస్ నుంచి పడకల్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రోడ్డు పనులు చేపట్టాలంటూ బుధవారం వెంకటాపూర్ తండా నుంచి పడకల్ గ్రామం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు చేపట్టడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ అజీం, యూత్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నాయకులు ఆరీఫ్, రమేష్, శ్రీను, నరసింహ, భిక్షపతి, రమేష్, పరమేందర్, కృష్ణ పాల్గొన్నారు.

త్వరలో రచ్చబండ

- చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తా
- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- కడ్తాల్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్: రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఏయే గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చాం, ఎంత అభివృద్ధి జరిగింది, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు త్వరలోనే గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమానికి శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే.. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు త్వరలోనే ప్రతి మండలంలో మార్నింగ్‌వాక్ లాంటి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించడంతో పాటు, సమస్యలను గుర్తించిన వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వంద అసెంబ్లీ సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ పోటీ చేస్తుందన్నారు. ఇక్కడి పథకాలను, దేశం మొత్తం చూస్తోందని, మరే రాష్ట్రంలో ఇలాంటి పథకాలు అమలు కావడం లేదని చెప్పారు. దేశ ప్రజలు కూడా బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని, అనుబంధ సంఘాలను, విభాగాలను మరింత బలోపేతం చేసేందుకు, క్రియాశీలకంగా పనిచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కాగా, మండల పరిధిలోని గోవిందాయిపల్లికి చెందిన శ్రీనయ్యకు సీఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరైన రూ.56 వేల చెక్కును బాధితుడికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, సర్పంచ్‌లు హరిచంద్, రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, గోపాల్, ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, ఎల్లగౌడ్, జైపాల్‌రెడ్డి , వినోద్, నాయకులు రాజేందర్, గంప శ్రీను, నర్సింహగౌడ్, జహంగీర్‌అలీ, సాయిలు, చంద్రమౌళి, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆరోగ్య దినోత్సవం



రోగులకు కిట్లు అందిస్తున్న డాక్టర్ పరీక్షిత్ , వైద్య సిబ్బంది

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో బుధవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య, ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు వివిధ రకాల పండ్లతో కూడిన కిట్లను వైద్యాధికారి డా.పరిక్షిత్ నరేందర్ పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉత్తమ సేవలు అందించిన వైద్య సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగరాజు, జయశ్రీ, సిబ్బంది ఏసుమణి, తిరుపతిరెడ్డి, సునీత, హనుమంత్, గోపాల్‌రెడ్డి, వెంకటయ్య, బాషా, సురేశ్, పవన్, కలమ్మ, సలీమ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాలు



ఆమనగల్లు: కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ ప్రారంభించారు. శిబిరంలో కంటి వైద్య సహాయకులు విజయలక్ష్మి, నవీన్ 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కోఆప్షన్ సభ్యులు మేడిశెట్టి శ్రీధర్, స్థానిక ప్రభుత్వాస్పత్రి మెడికల్ ఆఫీసర్ డా.పరిక్షిత్ నరేందర్, సిబ్బంది తిరుపతిరెడ్డి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు అంజయ్యకు సన్మానం



అంజయ్యను సన్మానిస్తున్న గవర్నర్ తమిళసై

కడ్తాల్: ఉపాధ్యాయుడు అంజయ్యను గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ సన్మానించారు. తలకొండపల్లి మండలం పడకల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పండుగ అంజయ్య 63 సార్లు రక్తదానం చేశారు. బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ అంజయ్యను సన్మానించి ఉత్తమ రక్తదాత అవార్డు అందజేశారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి, పాండుగౌడ్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

మనఊరు–మనబడితో మహర్దశ

- అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం



ఇబ్రహీంపట్నం రూరల్: అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నం రూరల్: మన ఊరు–మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని ఎంపీపీ కృపేశ్ అన్నారు. బుధవారం మండలంలోని కప్పపహాడ్ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పలకా బలపం ఇచ్చి అక్షరాలు దిద్దించారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని, విద్యార్థులకు అవసరమైన సైన్స్ పరికరాలు అందజేస్తానని ఎంపీపీ హామీ ఇచ్చారు. ఆన్‌లైన్ పాఠాల కోసం టీవీ సమకూరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ హంసమ్మ, ఎంపీటీసీ భరత్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ అంజయ్య, జిల్లా సీఎంఓ కృష్ణ, ఉపసర్పంచ్ మునీర్, సింగిల్ విండో డైరెక్టర్ బాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సతీష్, హెచ్ఎం వెంకటేష్, ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, పరమేశ్వరి, శ్రీకాంత్, పుష్పలత, సునీత పాల్గొన్నారు.

యాచారం ప్రాథమిక పాఠశాలలో..

యాచారం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని ఎంపీపీ కొప్పు సుకన్య పేర్కొన్నారు. యాచారం ప్రాథమిక పాఠశాలలో బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారులను పాఠశాలలో చేర్పించి అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదిబట్ల మున్సిపల్ కేంద్రంలో..

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తోందని ఇబ్రహీంపట్నం మండల ఏఈ ఇంద్రాసేనారెడ్డి పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం బడిబాటలో భాగంగా చిన్నారులతో అక్షరాభ్యాసం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య, మౌనిక, నోడల్ అధికారి గోవర్ధన్, ప్రధానోపాధ్యాయులు పరమేష్, ఉపాధ్యాయులు బబ్లీ, భారతి, జంగయ్య, అశోక్, రామ్మోహన్, అంగన్‌వాడీ టీచర్లు బేబీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మంచాల మండలంలో..

మంచాల: మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యార్థులకు బుధవారం సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు నాగరాజుగౌడ్, బాలరాజ్, హెచ్ఎం సత్తారి రాజిరెడ్డి, ముంతాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో

తలకొండపల్లి: బీజాక్షరాలు నూతన సమాజ నిర్మాణానికి సోపానాలని సర్పంచ్ వెంకట్రాంరెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలు, బడిబాటలో భాగంగా మండల పరిధిలోని ఖానాపూర్ జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యురాలు సరిత, గణేశ్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్టు అధ్యక్షుడు బుచ్చయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ జగన్, గోపాల్‌జీ, కర్ణాకర్‌రెడ్డి, మల్లేశ్, శారదాదేవి, తులసి, బాలస్వామి, సతీష్, ప్రాథమిక ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు శంకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.